ప్రెస్ రిలీజ్ తేది.03-08-2020

ఫోన్ ఇన్ కార్యక్రమం ద్వారా వచ్చిన ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టరు డాక్టర్ ఎ.శరత్ రెవిన్యూ డివిజనల్ అధికారులను, జిల్లా అధికారులను ఆదేశించారు.

కరోనా వైరస్ నేపథ్యంలో ప్రతి సోమవారం నిర్వహించబడే ప్రజావాణి కార్యక్రమానికి ప్రత్యామ్నాయంగా జిల్లా కలెక్టరు తన ఛాంబర్‌లో స్వయంగా ప్రజల నుండి ఫోన్ ఇన్ కార్యక్రమం ద్వారా ఫిర్యాదులను స్వీకరించారు. **20** ఫిర్యాదులు రావడం జరిగింది. ఫోన్ ఇన్ కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదులను సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకొని పరిష్కరించాలని ఆదేశించారు.

జుక్కల్ మండలం పెద్దఎడ్గి గ్రామం నుండి సురేష్ చవాన్, మాచారెడ్డి మండలం గణపూర్ గ్రామం నుండి సుదర్శన్‌రెడ్డి, భికనూర్ మండలం పెద్దమల్లారెడ్డి గ్రామం నుండి రమేశ్, తాడ్వాయి మండల కేంద్రం నుండి జనార్దన్, ఎల్లారెడ్డి మండల కేంద్రం నుండి ప్రదీప్‌కుమార్, కామారెడ్డి మండలం కేసంపల్లి గ్రామం నుండి భాస్కర్‌రెడ్డి, బిచుకుంద మండలం గుండెకల్లూర్ గ్రామం నుండి లాలయ్య, భికనూర్ మండలం జంగంపల్లి గ్రామం నుండి బాలపోచయ్య, గాంధారి మండలం పోనేపల్లి గ్రామం నుండి, ఎల్లారెడ్డి మండలం లింగారెడ్డిపేట గ్రామం నుండి, భికనూర్ నుండి బాపురెడ్డి, సదాశివనగర్ నుండి రమేశ్ ఫిర్యాదుదారులు భూసమస్యలను స్థానిక మండల తహాశీలుదార్లతో పరిష్కరించడం జరుగుతుందని తెలియచేశారు. కామారెడ్డి మున్సిపాలిటీలో అటెండరుగా పనిచేసే నర్సింహులు అనే వ్యక్తి తప్పుడు ధృవీకరణ పత్రాలు కలిగివున్నారనే ఫిర్యాదుపై పరిశీలించాలని కామారెడ్డి మున్సిపల్ చైర్మన్‌ను ఆదేశించారు. బిచుకుంద మండలం గుండెకల్లూరు గ్రామం ఎస్‌సి కాలనీ దగ్గరగా కడుతున్న శ్మశానవాటికను దూరంలో కట్టాలనే ఫిర్యాదుపై జిల్లా పంచాయితీ అధికారిని క్షేత్రస్థాయిలో పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పిట్లం మండలం కారెగావ్ గ్రామం నుండి రాజు ఎంపిటిసి చెరువులోనికి నీరు వెళుతున్న వైపే వైకుంఠధామం నిర్మాణం చేస్తున్నారనే ఫిర్యాదుపై సంబంధిత తహాశీలుదారుతో పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. కామారెడ్డి పట్టణం సుభాష్‌రోడ్‌లో వాసవి ఇడ్లీ సెంటర్‌లో కరోనా నేపథ్యంలో వ్యక్తిగత దూరం పాటించడం లేదని, పరిశుభ్రత లేదనే ఫిర్యాదుపై తహాశీలుదారు, మున్సిపల్ కమిషనర్‌లు తనిఖీ చేసి చర్య తీసుకోవాలని ఆదేశించారు.

ఫోన్ ఇన్ కార్యక్రమంలో జిల్లా అసిస్టెంట్ కలెక్టరు హేమంత్ కేశవ్ పాటిల్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

=========జిల్లా పౌర సంబంధాల అధికారి, కామారెడ్డి గారిచే జారీ చేయనైనది.